మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శుక్రవారం | 19 | జూన్ | 2026 | పేజీలు : 10

# వాస్తవాలను వక్రీకరిస్తూ తప్పుదోవ పట్టిస్తున్న వైసిపి : మంత్రి కొల్లు రవీంద్ర




**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర విశాఖ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పేర్ని నాని తమ పార్టీ నాయకుల వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేసినట్లు దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు గతంలో మహిళల పట్ల జరిగిన అవమానకర వ్యాఖ్యలు, ఘటనలను మరచిపోయారని ఆరోపించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై చేసిన వ్యాఖ్యలను కూడా మంత్రి ఖండించారు. పేర్ని నానిపై తీవ్ర ఆరోపణలు చేసిన కొల్లు రవీంద్ర, పేదల బియ్యం అక్రమాల కేసులో ఆయనపై ఆరోపణలు ఉన్నాయని, ప్రస్తుతం బెయిల్‌పై బయటకు వచ్చి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ నేతల మాటలే ఆ పార్టీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి రాళ్లుగా మారతాయని వ్యాఖ్యానించారు. బీచ్ షాక్స్ విధానంపై స్పందిస్తూ, పర్యాటక రంగ ప్రోత్సాహంలో భాగంగా విశాఖపట్నం మరియు సూర్యలంక బీచ్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా బీచ్ షాక్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అన్ని ప్రభుత్వ శాఖలతో సంప్రదింపులు జరిపిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తక్కువ ఆల్కహాల్ శాతం కలిగిన పానీయాల విక్రయానికి మాత్రమే అనుమతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణ బాబు, చోడే వెంకట పట్టాభిరామ్, లోడగల కృష్ణ, బైరెడ్డి పోతన రెడ్డి  పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో రిసార్ట్స్ రాజ్యం..!

## అనుమతులెవరు ఇచ్చారు..?

- మోతుగూడెం - పొల్లూరు పరిసరాల్లో అక్రమ రిసార్ట్స్ కలకలం
- రెడ్ జోన్‌లో రిసార్ట్స్ ఎలా..? అధికారుల మౌనం ఎందుకు..?
- గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్న రిసార్ట్స్ వ్యాపారం
- పర్యాటకం పేరుతో అక్రమాలు..? విచారణ కోరుతున్న గిరిజనులు
- రిసార్ట్స్ వెనుక ఎవరి అండ..? అధికారులపై ప్రజల అనుమానాలు
- పొల్లూరు జలపాతం చుట్టూ అక్రమ నిర్మాణాలపై చర్యలెప్పుడు..?
- గిరిజన ప్రాంతంలో రిసార్ట్స్ రాజ్యం..! అనుమతులెవరు ఇచ్చారు..?



3వ పేజీలో

**పోలవరం జిల్లా, ( చింతూరు, మనం న్యూస్ ) , జూన్ 18 ( మనం న్యూస్ ) :** అందమైన ప్రకృతి సోయగాలకు నిలయంగా ఉన్న చింతూరు మండలంలోని పొల్లూరు జలపాతం, సీలేరు నదీ పరివాహక ప్రాంతం నిత్యం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తుండటంతో ఈ ప్రాంతంలో ఇటీవల రిసార్ట్స్ సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఈ రిసార్ట్స్ ఏర్పాటుపై ఇప్పుడు అనేక అనుమానాలు, ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక గిరిజనులు, గ్రామస్తుల కథనం ప్రకారం, పర్యాటక సౌకర్యాల పేరుతో పదుల సంఖ్యలో

# విశాఖపట్నం రేంజ్‌లో మాదకద్రవ్యాల నిర్మూలనకు బహుముఖ వ్యూహం

- 'జీరో కల్టివేషన్' సాధనే లక్ష్యం
- నేడు 490 కేసులకు సంబంధించిన రూ. కోట్లాది విలువైన 20,876 కిలోల గంజాయి, 23.68 కిలోల హషీష్ ఆయిల్ బహిరంగ ధ్వంసం



2వ పేజీలో

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం' నిర్మాణంలో భాగంగా

# నీట్ యూజీ-2026 అభ్యర్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం : జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి



2వ పేజీలో

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** నీట్ యుజీ-2026 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు (స్త్రీ, పురుషులకు) జూన్ 21న ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ నూతన ఒరిజినల్ హాల్ టికెట్ చూపించి మాత్రమే ఉచితంగా ప్రయాణించవచ్చని, పాత హాల్ టికెట్లు, ఫోటోకాపీలు లేదా ఇతర పత్రాలు చెల్లవని స్పష్టం

# విశాఖపట్నం రేంజ్‌లో మాదకద్రవ్యాల నిర్మూలనకు బహుముఖ వ్యూహం

**ఒకటి తరువాయి** విశాఖపట్నం రేంజ్ పోలీస్ శాఖ చారిత్రాత్మక విజయాలను నమోదు చేస్తోంది. గంజాయి సాగు, అక్రమ రవాణా, మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే ధ్యేయంగా చట్టపరమైన నిర్బంధాలు, కఠిన చర్యలతో పాటు సామాజిక అవగాహన, ప్రత్యామ్నాయ జీవనోపాధి కార్యక్రమాలతో కూడిన సమగ్ర కార్యాచరణను పోలీసులు విజయవంతంగా అమలు చేస్తున్నారు.హోం మంత్రి వర్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ:రాష్ట్రంలో మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని స్థాపించడమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతూనే, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాము. యువతను డ్రగ్స్ బారిన పడకుండా రక్షించేందుకు విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము. గంజాయి నెట్‌వర్క్‌లను సమూలంగా ధ్వంసం చేయడానికి అంతరాష్ట్ర, అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, నిందితుల ఆస్తులను సైతం అటాచ్ చేస్తున్నాం. పోలీసుల పటిష్టమైన నిఘా, అంకితభావం వల్లే నేడు విశాఖ రేంజ్ 'జీరో కల్టివేషన్' దిశగా చారిత్రాత్మక అడుగులు వేసిందన్నారు."

**విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, మాట్లాడుతూ:**

?"జులై 2024లో మేము నిర్దేశించుకున్న సున్నా సాగు చారిత్రాత్మక లక్ష్యాన్ని జనవరి 2026 నాటికి నూటికి నూరు శాతం సాధించగలిగాము. 2021--22లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7,515.15 ఎకరాలుగా ఉన్న గంజాయి సాగు విస్తీర్ణాన్ని, నిరంతర నిఘా, డ్రోన్ల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల పంపిణీ ద్వారా 0 ఎకరాలకు తీసుకువచ్చాం. కేవలం చట్టాల అమలు మాత్రమే కాకుండా గిరిజన యువతకు ఉపాధి కల్పన, కౌన్సిలింగ్, మరియు విస్తృత సామాజిక చైతన్యం ద్వారా ఈ విజయం సాధ్యమైంది."

**గణనీయమైన ఫలితాలు -- కీలక గణాంకాలు (జూలై-2024 నుండి ఇప్పటివరకు):**

కేసులు ఒ అరెస్టులు: రేంజ్ పరిధిలో మొత్తం 1,142 ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేసి, 3,377 మంది నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.స్వాధీనం చేసుకున్న ముతా సొత్తు: 65,560 కిలోల గంజాయి, 83.19 కిలోల హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకొని, రవాణాకు ఉపయోగించిన 832 వాహనాలను సీజ్ చేశారు. ఆర్థిక దర్యాప్తు ఒ ఆస్తుల ఫ్రీజ్: నేరగాళ్ల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తూ 19 కేసుల్లో 18 మంది నిందితులకు చెందిన రూ.11.02 కోట్ల విలువైన ఆస్తులను ఫ్రీజ్ చేశారు.

**కఠిన నిర్బంధ చర్యలు**

పునరావృత నేరస్థులపై కఠిన చర్యల్లో భాగంగా 132 మందిపై ప్రతిపాదనలు పంపగా, 51 మందిని ఇప్పటికే నిర్బంధించారు. అలాగే 1,942 హిస్టరీ షీట్లు తెరిచారు.?పరారీలో ఉన్న నేరస్థుల పట్టివేత: 64 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరారీలో ఉన్న 497 మంది నిందితులను, 419 మంది నాన్-బెయిలబుల్ వారెంట్ నిందితులను అరెస్ట్ చేశారు. అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ముఠాల ఛేదనం: ?అనకాపల్లి జిల్లా (పరవాడ పి.ఎస్): జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆధ్వర్యంలో శ్రీలంక డ్రగ్స్ మాఫియాతో సంబంధాలున్న అంతర్జాతీయ ముఠాను ఛేదించి, రూ.1.07 కోట్ల విలువైన 213.360 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా (అన్నవరం పి.ఎస్): జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర ముఠాను చాకచక్యంగా ఛేదించి, రూ.1.04 కోట్ల విలువైన 209.04 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.పునరావాసం మరియు ప్రత్యామ్నాయ జీవనోపాధి: ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం: 2025-26లో 1.59 కోట్ల మొక్కలు, 37,678 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేసి, 29,840 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును విజయవంతంగా ప్రోత్సహించారు.గిరిజన యువతకు ఉపాధి: గంజాయి రవాణాకు దూరంగా ఉంచేందుకు నైపుణ్యాభివృద్ధి ద్వారా 415 మందికి ఉపాధి కల్పించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్‌బిల్డింగ్ ద్వారా 360 మంది యువకులకు ప్రత్యేక శిక్షణ, 80 మంది గిరిజన మహిళలకు టైలరింగ్‌లో స్వయం ఉపాధి శిక్షణ అందించారు. డీ-అడిక్షన్ కేంద్రాలు: మాదకద్రవ్యాలకు బానిసలైన 258 మందిని డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

**సాంకేతికత - అంతర్రాష్ట్ర సమన్వయం - శిక్షణ:**






సాంకేతిక పరిజ్ఞానం: కే హెచ్ ఓ జే, ఎన్ ఐ డి ఏ ఏ ఎన్, ఎన్ ఎ టి జి ఆర్ ఐ డి, మరియు ఐ సి జె ఎస్ డేటాబేస్‌ల ద్వారా 173 మంది అంతర్రాష్ట్ర నిందితులను గుర్తించారు. డ్రోన్ల ద్వారా 144 హాట్‌స్పాట్లను గుర్తించి 144 మందిని అరెస్ట్ చేశారు. చెక్ పోస్టులు: రేంజ్ పరిధిలోని 28 స్టాటిక్, 480 డైనమిక్ చెక్‌పోస్టుల ద్వారా తనిఖీలు చేస్తూ 62,446 కిలోల గంజాయి, 69.29 కిలోల హషీష్ ఆయిల్ సీజ్ చేశారు. అధికారులకు శిక్షణ: దర్యాప్తు నాణ్యత పెంచేందుకు డి.ఎస్.ఎల్.యు, ఎన్ ఎ సి ఐ ఎన్ సంస్థల సహకారంతో 182 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కోర్టుల్లో సమర్థవంతంగా వాదించి 80 కేసుల్లో 143 మంది నిందితులకు శిక్షలు పడేలా చేసిన అధికారులను రివార్డులతో సత్కరించారు.

**ప్రజా ఉద్యమంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు:**

సంకల్పం: 22,050 అవగాహన కార్యక్రమాల ద్వారా 12.72 లక్షల మంది ప్రజలను, 6,575 విద్యాసంస్థల్లో 5.39 లక్షల మంది విద్యార్థులను చైతన్యపరిచారు. 4,094 ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేశారు.చైతన్యం: ఈ కార్యక్రమం ద్వారా 150 గ్రామాలకు చెందిన సుమారు 30,000 మంది రైతులు స్వచ్ఛందంగా గంజాయి సాగును బహిష్కరించారు.అభ్యుదయం సైకిల్ యాత్ర: 53 రోజుల పాటు 1,300 కిలోమీటర్లు ప్రయాణించి 2,500 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్-ఫ్రీ గ్రామాలు: సంకల్పం 2.0, అభ్యుదయం 2.0, చైతన్యం 2.0 ద్వారా విశాఖ రేంజ్ పరిధిలో ఇప్పటివరకు 234 గ్రామాలను 'డ్రగ్-ఫ్రీ' (మాదకద్రవ్యాలు లేని) గ్రామాలుగా ప్రకటించారు. నేటి గంజాయి ధ్వంసం కార్యక్రమ వివరాలు: ?గత ఏడాది కాలంలో భారీ ఎత్తున గంజాయిని ధ్వంసం చేసిన పోలీసులు, నేడు (తేదీ 18-06-2026) అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 490 కేసులలో స్వాధీనం చేసుకున్న 20,876 కిలోల గంజాయిని, 23.68 కిలోల హషీష్ ఆయిల్‌ను చట్టప్రకారం పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు. గత ధ్వంసం వివరాల పట్టిక: గతంలో నిర్వహించిన గంజాయి ధ్వంసం కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే, విశాఖపట్నం రేంజ్ పోలీసులు మాదకద్రవ్యాల నిర్మూలనలో వరుసగా భారీ విజయాలను సాధిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా: జనవరి 2025: 2025 జనవరి 28, 29 తేదీల్లో అనకాపల్లి జిల్లాకు చెందిన 459 కేసులలో స్వాధీనం చేసుకున్న 34,818 కిలోల గంజాయిని, 39.04 కిలోల హషీష్ ఆయిల్‌ను ధ్వంసం చేశారు. ఫిబ్రవరి 2025: అదే ఏడాది ఫిబ్రవరి 21, 22 తేదీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన 255 కేసులలోని 30,005 కిలోల గంజాయిని, 35.35 కిలోల హషీష్ ఆయిల్‌ను విజయవంతంగా నిర్మూలించారు. మార్చి 2025: తదుపరి చర్యగా మార్చి 20 తేదీన విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 226 కేసులకు సంబంధించి 8,027 కిలోల గంజాయిని బహిరంగంగా ధ్వంసం చేయడం జరిగింది. ఫిబ్రవరి 2026: నిఘాను మరింత తీవ్రం చేస్తూ, 2026 ఫిబ్రవరి 25న అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన రికార్డు స్థాయి 783 కేసులలో పట్టుబడిన 52,336 కిలోల గంజాయిని, 142.45 కిలోల హషీష్ ఆయిల్‌ను ఒకేసారి ధ్వంసం చేశారు. జూన్ 2026 (నేడు): ఈ నిరంతర ప్రక్రియలో భాగంగానే, నేడు (18-06-2026) రేంజ్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు శ్రీకాకుళం జిల్లాల వ్యాప్తంగా ఉన్న 490 కేసులకు సంబంధించిన 20,876 కిలోల గంజాయిని, 23.68 కిలోల హషీష్ ఆయిల్‌ను చట్టప్రకారం పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు.మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా చట్ట అమలు, ప్రజా చైతన్యం, ప్రత్యామ్నాయ జీవనోపాధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ విశాఖపట్నం రేంజ్ పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలతో ముందుకు సాగుతారు.ఈ బృహత్తర కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ , అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా , విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి , మరియు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ యూజీ-2026 అభ్యర్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం : జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

**ఒకటి తరువాయి** చేశారు. ఈ సౌకర్యం పరీక్ష రోజు మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ముందుగానే ప్రయాణ ప్రణాళిక రూపొందించుకోవాలని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు.

## సింహాచలం అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆకస్మిక మృతి

**సింహాచలం , జూన్ 18 ( మనం న్యూస్ ) :**సింహాచలం అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆకస్మిక మృతి . సింహాచలం అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆకస్మిక మృతి .ఎల్లపువాని పాలెంలో నివాసం ఉంటున్న ఎరబోలు శ్యామ్ కు గుండె పోటు తక్షణమే నగరం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు చికిత్స పొందుతూ మృతి



# గిరిజన ప్రాంతంలో రిసార్ట్స్ రాజ్యం..!

**ఒకటి తరువాయి** రిసార్ట్స్ ఏర్పాటు చేయబడుతున్నాయని, వాటి వల్ల గ్రామీణ వాతావరణం దెబ్బతింటోందని ఆరోపిస్తున్నారు. కుటుంబాలతో వచ్చే పర్యాటకుల కంటే ఇతర కార్యకలాపాల కోసం వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉందని వారు చెబుతున్నారు.

**గిరిజన ప్రాంతాల్లో చట్టాలు ఏమంటున్నాయి..?**

చింతూరు ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన గిరిజన మండలం. ఇలాంటి ప్రాంతాల్లో భూముల కొనుగోలు, నిర్మాణాలు, వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉన్నాయి. గిరిజన భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకోవడం, వినియోగించడం చట్టపరమైన పరిమితులకు లోబడి ఉంటుంది. అలాంటి ప్రాంతాల్లో రిసార్ట్స్ నిర్మాణానికి సంబంధిత శాఖల నుంచి అనుమతులు తప్పనిసరి. అయితే ప్రస్తుతం నడుస్తున్న రిసార్ట్స్‌కు పర్యాటక శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ, అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర విభాగాల నుంచి పూర్తి స్థాయి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**

రిసార్ట్స్‌లో బస చేసే సందర్శకుల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా? పోలీస్ శాఖకు సమాచారం అందిస్తున్నారా? బయోమెట్రిక్ లేదా గుర్తింపు పత్రాల నమోదు జరుగుతోందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ప్రతిరోజూ ఎంతమంది వస్తున్నారు, ఎంత మొత్తంలో వసూళ్లు చేస్తున్నారు, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారా లేదా అనే అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమాలకు అడ్డాగా మారుతున్నాయా..?**

కొన్ని రిసార్ట్స్‌లో అనుమానాస్పద వ్యక్తుల రాకపోకలు పెరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే గంజాయి సాగు, అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో, ఈ రిసార్ట్స్ కార్యకలాపాలపై కూడా నిఘా అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యాటకం పేరుతో జరుగుతున్న కార్యకలాపాలు నిజంగా చట్టబద్ధమైనవేనా? లేక ఇతర అక్రమాలకు ఆశ్రయం కల్పిస్తున్నాయా? అనే అంశాలపై పోలీసులు, రెవెన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్**

మోతుగూడెం , ఫొల్లూరు ప్రాంతాలు మొత్తం జెన్కో పరిధిలోని భూములు అందుకే ఈ మధ్య కాలంలోనే వారు కొన్ని రిసార్ట్స్ కు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. అయినా వాటిపై ఇంతవరకు చర్యలు తీసుకోని అధికారులు, ఇప్పటికైనా పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న రిసార్ట్స్‌పై వెంటనే నోటీసులు జారీ చేయాలని, అన్ని అనుమతులను బహిర్గతం చేయాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక చట్టాలను ఉల్లంఘిస్తూ ఎవరైనా వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి అందాలను కాపాడుతూ, గిరిజనుల హక్కులను రక్షిస్తూ, చట్టబద్ధమైన పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతంలోని ఆదివాసి సంఘాల నాయకులు, ప్రతినిధులు పత్రికల ద్వారా అలాగే వినతి పత్రం ద్వారా కూడా ప్రభుత్వాన్ని కూడా విన్నవించారు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి

# భీమిలి డివిజన్లో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ సుడిగాలి పర్యటన

**- తగరపువలస ఎరువుల దుకాణంలో ఆరా, క్షేత్రస్థాయి సర్ ప్రక్రియ పరిశీలన**
**- చంద్రంపాలెం పాఠశాల.. ల్యాబ్ సందర్శన, తాళ్లవలస సచివాలయం తనిఖీ**

**విశాఖపట్టణం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ గురువారం భీమిలి డివిజన్ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. తగరపువలసలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. తాళ్లవలస సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సేవలను పరిశీలించారు. చంద్రంపాలెం పాఠశాలను సందర్శించి అక్కడ దివిస్ సహకారంతో జరుగుతున్న మైదానం అభివృద్ధి పనులను చూశారు. అలాగే తగరపువలసలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రజలతో, బీఎల్వోలతో మాట్లాడారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తగరపువలస వెళ్లిన ఆయన ముందుగా శ్రీమన్నారాయణ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీఐఎంఎస్ యాప్ వినియోగం, ఓటీపీ ఆధారంగా యూరియా, డీఏపీ ఎరువుల సరఫరా తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఎరువుల సరఫరా ప్రక్రియ దుర్వినియోగం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు చెప్పారు. అనంతరం



తగరపువలస గ్రామంలో జరుగుతున్న సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. ప్రజలు, బీఎల్వోలతో మాట్లాడి ప్రక్రియ కొనసాగుతున్న తీరుపై ఆరా తీశారు. పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం తాళ్లవలస సచివాలయాన్ని తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను గమనించారు.

ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రగతి నివేదికలను, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే చంద్రంపాలెం పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ జరిగిన అడ్మిషన్ల గురించి అడిగారు. తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయి.. పాఠ్య పుస్తకాలు అందించారా లేదా అని ఆరా తీశారు. ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి అక్కడి వారితో మాట్లాడారు. అలాగే దివిస్ సహకారంతో అభివృద్ధి చేస్తున్న మైదానాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పర్యటనలో ఆయన వెంట భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, వ్యవసాయ శాఖ జేడీ అప్పలస్వామి, ఏపీసీ చంద్రశేఖర్, భీమిలి తహశీల్దార్ రామారావు, ఇతర అధికారులు ఉన్నారు.

# జీవీఎంసీ వెస్ట్ జోన్ లో జూన్ 23న రెవెన్యూ (ట్యాక్స్) మేళా : వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ బి.హేమావతి

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ వెస్ట్ జోన్ పరిధిలో దిగువ తెలుపబడిన వార్డులలో ఉన్న నివాసితుల ఆస్తులకు సంబంధించిన పలు సేవలను మల్కాపురం న్యూ మరిడిమాంబ కళ్యాణ మండపంలో జీవీఎంసీ రెవెన్యూ (ట్యాక్స్) మేళాలో పరిష్కరించడం జరుగుతుందని జోనల్ కమిషనర్ బి. హేమావతి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.వెస్ట్ జోన్ పరిధిలో 40, 58, 59, 60, 61, 62, 63 వార్డుల ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, విశాఖ వెస్ట్ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్, రెవిన్యూ అధికారులు జూన్ 23న ఉదయం 9 గంటలకు మల్కాపురం న్యూ మరిడిమాంబ కళ్యాణ మండపం నందు నిర్వహించనున్న జీవీఎంసీ రెవెన్యూ (ట్యాక్స్) మేళాలో అందుబాటులో ఉంటారని తెలిపారు.కావున ప్రజలు, ఆస్తి పన్నుదారులు తమ ఇంటి పన్నులు, నీటి చార్జీలు మొదలైన దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను ఈ మేళాలో పరిష్కరిం



చుకోవచ్చునని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు, గృహ యజ మానులు ఈ సదవకాశాన్ని వినియోగిం చుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు సంబ ంధిత పత్రాలతో రెవెన్యూ (ట్యాక్స్) మేళాలో పాల్గొనాలని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష..30000 జరి మానా

**పెందుర్తి , జూన్ 18 ( మనం న్యూస్ ) :** పోక్స్ కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 30000 జరిమానా విధిస్తూ పోక్స్ కోర్టు న్యాయమూర్తి పి మంగాకుమారి తీర్పు వెల్లడించారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం వేపగుంట రామాలయం వీధిలో 2022, జూలై 12న సాయంత్రం 5:30 ఘటన జరిగింది. గోంధేసి నిర్మల రెడ్డి (37 సం.) ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.బాధిత బాలిక: (8 సం.)ఆరోపితుడు: గోర్లె నాగరాజు (54 సం.)బాధిత బాలిక ఆరోపితుడి ఇంటి వద్ద ఆడుకుంటుండగా, అతడు ఆమెను గదిలోకి తీసుకెళ్లి, అనుచితంగా శారీరకంగా తాకి లైంగిక వేధింపులకు గురిచేశాడు. అనంతరం తన ప్రైవేట్ భాగాలను కూడా ఆమె చేతులతో తాకించాడు. ఈ సమయంలో అతని భార్య అక్కడికి రావడంతో బాలికను విడిచిపెట్టాడు. సంఘటనపై బాధితురాలు కుటుంబీకులు ఫిర్యాదు చేయడంతో ఇప్పటి పెందుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కె. నీలిమ, ఎస్సై (మహిళా పోలీస్ స్టేషన్, విశాఖపట్నం)-సిపి ఆదేశాలు మేరకు దిశా ట్రాన్స్ఫర్ చేశారు. 2022 నవంబర్ 16న ఛార్జ్ సీటు దాఖలు చేశారు. బుధవారం కోర్టు ఆరోపితుడిని దోషిగా తేల్చింది.శిక్ష: 5 సంవత్సరాల సాధారణ కారాగార శిక్ష విధించడమే కాకుండా జరిమానా: 30,000 విధించి, 5,000 ప్రభుత్వానికి.?25,000 బాధిత బాలికకు పరిహారం అందజేయాలని న్యాయమూర్తి పి. మంగా కుమారి తీర్పు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

# ఫారిన్ అడ్మిట్స్‌తో భాగస్వామ్యం ద్వారా క్రిజాక్..స్టూడెంట్ మొబిలిటీ

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** భారతదేశంలోని ప్రముఖ టెక్నాలజీ ఆధారిత అంతర్జాతీయ విద్యార్థి మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన క్రిజాక్ లిమిటెడ్, ఈ రోజు ఎడ్యుమెంట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌లో వ్యూహాత్మక పెట్టుబడిని పెట్టినట్లు వెల్లడించింది. ఫారిన్‌అడ్మిట్స్ ఆపరేటర్‌గా ఎడ్యుమెంట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ చిరపరిచితం. ఫారిన్‌అడ్మిట్స్ అనేది ఒక ఏఐ-ఫస్ట్ స్టూడెంట్ మొబిలిటీ ప్లాట్‌ఫామ్, ఇది లక్ష మందికి పైగా విద్యార్థులకు సేవలు అందించటంతో పాటుగా రూ. 1,500 కోట్లకు పైగా విద్యా రుణాలను అందించింది. కంపల్సరీ కన్వర్టబల్ డిబెంచర్లు (సిసిడిలు) మరియు కంపల్సరీ కన్వర్టబల్ ప్రిఫరెన్స్ షేర్ల (సిసిపిఎస్) ద్వారా రూపొందించబడిన ఈ పెట్టుబడి, సాంకేతికత ఆధారిత, ఫుల్ స్టాక్ స్టూడెంట్ మొబిలిటీ ప్లాట్‌ఫారమ్‌గా క్రిజాక్ మారుతున్న పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది విద్యార్థుల ప్రయాణంలోని ప్రతి దశలోనూ వారికి సేవలందించే ఏఐ-ఆధారిత ఫైనాన్సింగ్ మరియు వీసా పరిష్కారాల రంగంలోకి తన పరిధిని విస్తరిస్తుంది. ఈ పెట్టుబడితో, విదేశీ విద్యా ప్రయాణంలోని అత్యంత కీలకమైన దశలైన గమ్యాన్ని ఎంచుకోవడం, ఆర్థిక సహాయం పొందడం మరియు వీసా క్లియర్ చేయడం వంటి వాటిలో విద్యార్థులకు మరియు కౌన్సెలింగ్ భాగస్వాములకు మద్దతు ఇచ్చే తన సామర్థ్యాన్ని క్రిజాక్ మరింత బలోపేతం చేసుకుంటుంది. ఈ దశలన్నీ వేగం, కచ్చితత్వం మరియు విస్తృత స్థాయిని అందించే ఏఐ-సామర్థ్యం గల సాంకేతికతతో పనిచేస్తాయి. ఫారిన్ అడ్మిట్స్ తన ప్రస్తుత బ్రాండ్ మరియు యాజమాన్యం కింద ఒక స్వతంత్ర సంస్థగా పనిచేయడం కొనసాగిస్తుంది, తద్వారా దాని వృద్ధికి ఆధారమైన సంస్థాగత చురుకుదనాన్ని, విద్యార్థి-కేంద్రీకృత సంస్కృతిని కాపాడుకుంటుంది. మొబిలిటీ ప్లాట్‌ఫామ్ నుండి ఫుల్ స్టాక్, ఏఐ సామర్థ్యం గల విద్యార్థి మౌలిక సదుపాయాల వరకు అంతర్జాతీయ స్టూడెంట్ మొబిలిటీలో అగ్రగామిగా నిలవడానికి, సాంకేతికత మరియు భాగస్వామ్యాలలో క్రిజాక్ నిరంతరం పెట్టుబడులు పెడుతూ వస్తోంది. ఇది యూకే, కెనడా, ఐర్లాండ్, ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్‌లోని 400కు పైగా సంస్థలతో తన కౌన్సెలింగ్ భాగస్వాముల గ్లోబల్ నెట్‌వర్క్‌ను అనుసంధానిస్తోంది. ఆ ప్రయాణంలో ఫారిన్‌అడ్మిట్స్ పెట్టిన ఈ పెట్టుబడి తదుపరి ప్రధాన ముందడుగు. దీనిద్వారా ఫైనాన్సింగ్ మరియు వీసా ప్రిపరేషన్లో ఏఐ ఆధారిత, నేరుగా విద్యార్థులకు చేరే సామర్థ్యాలను ఈ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకురావడం, మరియు కౌన్సెలింగ్ భాగస్వాములకు మునుపెన్నడూ లేని విధంగా విద్యార్థులకు మరింత సంపూర్ణంగా సేవ చేయడానికి అవసరమైన సాధనాలను అందించడం సాధ్యమవుతుంది. ఫారిన్‌అడ్మిట్స్ ఈ విలీన సంస్థకు ఒక యాజమాన్య, అవార్డు గెలుచుకున్న టెక్నాలజీ స్టాక్‌ను అందిస్తోంది. భారతదేశపు మొట్టమొదటి ప్రీ-అడ్మిషన్ లోన్ అర్హత ఇంజిన్. దాదాపు 17కు పైగా రుణ భాగస్వాముల ద్వారా 80,000కు పైగా అసెస్‌మెంట్‌లు పూర్తి చేసి, విద్యార్థులు దరఖాస్తు చేయకముందే వారికి ఆర్థిక స్పష్టతను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 3,000కు పైగా విద్యార్థులు విశ్వసించిన, ఏఐ ఆధారిత వీసా ఇంటర్వ్యూ సిమ్యులేషన్ సాధనం. ఇది స్టూడెంట్ రిక్రూట్‌మెంట్‌లో 'డిజిటల్ ఇన్నోవేషన్ ఆఫ్ ది ఇయర్' విభాగంలో ది పయనీర్ అవార్డ్స్ 2025 విజేత.మార్కెట్ లీడర్‌గా, విద్యార్థులు మరియు కౌన్సెలింగ్ భాగస్వాముల అవసరాలకు అనుగుణంగా ముందుండటమే మా బాధ్యత. ఫైనాన్సింగ్ మరియు వీసా సేవలకు సంబంధించి ఒక ఉన్నత స్థాయి ఏఐ-సామర్థ్యాన్ని ఫారిన్‌అడ్మిట్స్ అందిస్తోందని డా. వికాష్ అగర్వాల్, చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, క్రిజాక్ లిమిటెడ్ చెప్పారు.

# ప్రశాంత విశాఖను మద్యం, మత్తు సంస్కృతికి కేంద్రంగా మార్చే వద్దు

## వై. యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళలు, అంగన్వాడిలు

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి వర్మ , రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మళ్ళ ధన లతా మాట్లాడుతూ .జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆదేశాలు మేరకు విశాఖపట్నం బీచ్‌లలో మద్యం విక్రయాల కోసం బీచ్ షాక్స్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ మరియు అంగన్వాడి విభాగం ఖండిస్తోంది. ప్రశాంతత, ప్రకృతి సౌందర్యం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యాసంస్థలతో ప్రత్యేక గుర్తింపు పొందిన విశాఖపట్నాన్ని మద్యం సంస్కృతికి కేంద్రంగా మార్చే ప్రయత్నాలను ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. మద్యం మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల మహిళలపై హింస, గృహహింస, లైంగిక దాడులు, రోడ్డు ప్రమాదాలు, యువత భవిష్యత్తు నాశనం వంటి సమస్యలు పెరుగుతున్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో నమోదవుతున్న మహిళలపై హింస కేసుల్లో గణనీయమైన భాగం మద్యపానంతో సంబంధం కలిగి ఉండటం ఆందోళనకరమన్నారు. విశాఖ గోవా కాదని, తనదైన చరిత్ర, సంస్కృతి, సామాజిక విలువలు





కలిగిన నగరమని పేర్కొంటూ, బీచ్ షాక్స్ పేరుతో మద్యం విక్రయాలను ప్రోత్సహించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ విద్యా మరియు వైద్య రంగాలను బలోపేతం చేయడం, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరింది. ఈ కార్యక్రమములో బయ్యవరపు రాధ , సత్యాల సాగరిక , చెరుకూరి రజిని , జియ్యని వెంకట సత్య , మజ్జి జ్యోతి , ఇప్పిలి పార్వతి , జయప్రద, కే శిరిష , బంగారమ్మ , పి జోషిలా, రామ లక్ష్మి , పద్మజ , కుసుమ, సంధ్య , వరలక్ష్మి , వెంకట లక్ష్మి , వసంత శ్రీదేవి , అనుష ఎమ్ వరలక్ష్మి పాల్గొన్నారు .

# గంజాయి కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

**అనకాపల్లి / కె.కోటపాడు , జూన్ 18 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితునికి 9వ అదనపు జిల్లా ఉ సెషన్స్ న్యాయమూర్తి ఎం.హరి నారాయణ (చోడవరం) గురువారం కీలక తీర్పు వెలువరించారు. నిందితుడు (ఏ 1): కార్తీక్ (26),(తండ్రి: సుందరమూర్తి, వృత్తి: క్లీనర్, ఈరోడ్ (గ్రామం/జిల్లా, తమిళనాడు.) నిందితుడి వద్ద నుంచి గతంలో 04 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కోర్టులో నిందితుడు తనపై మోపబడిన అభియోగాలను స్వచ్ఛందంగా అంగీకరించాడు. చట్టపరంగా నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ, 02 (రెండు) సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక వారం సాధారణ శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది. నిందితుడు 27.03.2024 నుండి 18.06.2026 వరకు రిమాండ్‌లో గడిపిన కాలాన్ని సి ఆర్ పి సి సెక్షన్ 428 ప్రకారం శిక్షా కాలంలో మినహాయించనున్నారు.ఈ కేసులోని రెండవ నిందితుడు (ఏ 2) ముప్పల శ్రీను పై విచారణ ప్రస్తుతం కోర్టులో కొనసాగుతోంది.ఈ కేసును కె.కోటపాడు ఎస్సై రాజన ధనుంజయ్ అత్యంత సమగ్రంగా దర్యాప్తు చేసి, కోర్టులో పక్కా సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురుపల్లి సూర్యప్రకాశరావు బలమైన వాదనలు వినిపించి నిందితుడికి శిక్ష పడేలా చేశారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వివరాలు వెల్లడించిన అనంతరం ప్రజలకు ఆదేశాలు జారీ చేశారు. "మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేసే ఒక సామాజిక రుగ్మత. గంజాయి



వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది. యువత వీటికి దూరంగా ఉండాలి. జిల్లాలో ఎక్కడైనా మాదక ద్రవ్యాల గురించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి, సమాజ రక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి , జూన్ 18 ( మనం న్యూస్ ):** జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసి హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత మండలాలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను అవసరమైతే సమీప సచివాలయాలు, పాఠశాలలు లేదా ఇతర షెల్టర్లకు తరలించేలా ముందస్తు మ్యాపింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. షెల్టర్లలో ఆశ్రయం పొందే ప్రజలకు ఆహారం, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ-కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, పీఎం సూర్య ఘర్ యోజనలో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నా రు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధా న్యతనిస్తూ ఓడీఎఫ్ హోదాను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయం తో పని చేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయ వంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి డీఆర్‌ఓ వై. శ్రీనివాస్‌తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 'మేడ్ ఇన్ ఇండియా'..సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ):** సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ నేడు భారత మార్కెట్లో ప్రవేశించింది. తాజా తరం కంట్రీమ్యాన్ ఇప్పుడు 'మేడ్ ఇన్ ఇండియా'గా, చెన్నైలోని బీఎండబ్ల్యూ గ్రూప్ తయారీ కేంద్రంలో పెట్రోల్ వేరియంట్‌గా స్థానికంగా ఉత్పత్తి చేయబడుతోంది. ఈ వాహనానికి సంబంధించిన బుకింగ్‌లు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మినీ ఇండియా అధీకృత డీలర్‌షిప్‌లలో ప్రారంభమయ్యాయి. డెలివరీలు కూడా తక్షణమే ప్రారంభం కానున్నాయి. బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రతినిధి హర్దీప్ సింగ్ బ్రార్ మాట్లాడుతూ సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ నిస్సందేహంగా 'ఒక కొత్త రకమైన భారీతనం'కు నిర్వచనంగా నిలుస్తుంది. ఇది మినీ యొక్క ఐకానిక్ డిజైన్‌ను మరింత అభివృద్ధి చేసి, ధైర్యవంతమైన రూపకల్పన, కుటుంబ ప్రయాణాలకు అనువైన విశాలమైన మరియు అత్యంత ఆచరణాత్మక క్యాబిన్‌తో కూడిన



ఆకర్షణీయమైన ఎస్ యూ వీ గా రూపుదిద్దుకుంది. అదే సమయంలో, మినీ కి ప్రత్యేకమైన గో కార్ట్ తరహా డ్రైవింగ్ అనుభూతిని యథాతథంగా కొనసాగిస్తుంది. ఈ మోడల్ ఇప్పుడు భారతదేశంలోనే తయారవుతుండటం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది మా ఉత్పత్తుల శ్రేణిని వ్యూహాత్మకంగా మరింత బలోపేతం చేయడమే కాకుండా, వినియోగదారులకు మరింత ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదనను అందిస్తుంది. ఆధునిక పట్టణ భారతీయ లగ్జరీ వినియోగదారులలో మినీ ఒక అత్యంత ఆకాంక్షిత బ్రాండ్‌గా నిలిచింది.సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ అనేది దృఢమైన పనితీరు, రోజువారీ వినియోగంలో బహుముఖ ప్రజ్ఞను కోరుకుంటూనే తమ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలనుకునే వారి కోసం రూపొందించబడింది.

## వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం

**కొత్తవలస , జూన్ 18 ( మనం న్యూస్ ):** ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ మరియు బెటర్మెంట్ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల మరోసారి ప్రభంజనం సృష్టించింది. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ఫలితాలను మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, విద్యా ప్రమాణాలలో తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే ప్రథమ సంవత్సరంలో 75 మందికి 400 పైగా మార్కులు మరియు ద్వితీయ సంవత్సరంలో 35 మందికి 900 పైగా మార్కులు వచ్చాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా కెంబూరు చంద్ర మౌళి మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి కష్టపడి చదివిన తపనకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల విజయం వెనుక ఉన్న పట్టుదల, శ్రమ, మరియు గురువుల మార్గదర్శకత ప్రధాన కారణమని పేర్కొన్నారు .కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ, ఈ అద్భుత విజయాల వెనుక ఉన్న ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో



గురువులు చూపిన అంకితభావానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ కుమార్ భావోద్వేగంతో మాట్లాడుతూ, ఈ విజయాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, రాబోయే సంవత్సరాల్లో ఇంకా గొప్ప ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే దిశగా నిరంతరం శ్రమించాలని ప్రోత్సహించారు. ఈ శుభ సందర్భాన కళాశాల ప్రిన్సిపాల్స్ అయినా సతీష్ , రాజ్ కుమార్ సురేష్ అలాగే ఇతర ఉపాధ్యాయులు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**భీమునిపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ):** తగరపువలసలోని శ్రీమన్నారాయణ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ గురువారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్ నుంచి అమలులోకి వచ్చిన ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానాన్ని రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా ఎరువుల విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, ఈ-పంట నమోదు వివరాల ఆధారంగా రైతులకు అవసరమైన ఎరువులు దశలవారీగా అందజేయనున్నట్లు తెలిపారు.

రైతులు తమ ఆధార్ సంఖ్యతో రైతు సేవా కేంద్రం లేదా ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో ఎరువులు పొందవచ్చని చెప్పారు. ప్రతి రైతు పంట నమోదు, రైతు నమోదు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకే యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయబడతాయని తెలిపారు. అలాగే రైతులు సేంద్రియ వ్యవసాయానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మాథుర్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి,



వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాలను బ్లాక్ చేయొచ్చు.. ప్రజల ప్రేమను ఆపలేరు

### వైసీపీ ఐటీ వింగ్ సెక్రటరీ సందీప్ రెడ్డి



**ఇచ్చాపురం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ ఖాతాను బ్లాక్ చేయడం, అలాగే పార్టీకి మద్దతుగా ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరుల ఖాతాలను లక్ష్యంగా చేసుకుని అడ్డుకునేందుకు జరుగుతున్న ప్రయత్నాలను వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ సెక్రటరీ చినపాన సాయి సందీప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల మద్దతు పూర్తిగా కోల్పోయి, రోజురోజుకూ ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ భయాందోళనలకు గురై ఇలాంటి వెనుకదారి రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేక సోషల్ మీడియా వేదికలపై ప్రత్యర్థి గొంతును నొక్కివేయాలని చూస్తోందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారిక ఖాతాలను బ్లాక్ చేయగలరని, పోస్టులను తొలగించగలరని, కార్యకర్తల ఖాతాలను టార్గెట్ చేయగలరని, కానీ కోట్లాది మంది ప్రజల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమ, అభిమానం, విశ్వాసాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఖాతాలపై దాడులు చేయడం ద్వారా తమ అసహనాన్ని, అభద్రతాభావాన్ని టీడీపీ మరోసారి బయటపెట్టుకుందని పేర్కొన్నారు. ప్రజల్లో తమపై విశ్వాసం లేదని, రాబోయే రోజుల్లో ప్రజల తీర్పు తమకు వ్యతిరేకంగా ఉండబోతుందని గ్రహించినందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కక్షసాధింపు చర్యలకు దిగినా ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేయడం ఎవరి వల్లా కాదని సాయి సందీప్ రెడ్డి పేర్కొన్నారు. ఖాతాలను ఆపవచ్చేమో గానీ ప్రజల ప్రేమను ఆపలేరని, పోస్టులను తొలగించవచ్చేమో గానీ జగన్‌కు ఉన్న ప్రజాదరణను తొలగించలేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ప్రజలే ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల తీర్పు ముందు ఇలాంటి కుట్రలు, కుయుక్తులు నిలవవని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భీమునిపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకమైన, సంక్షేమ ఆధారిత సుపరిపాలనతో ప్రజల విశ్వాసాన్ని చూరగొందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం భీమిలి నియోజకవర్గం 8వ వార్డు పరిధిలోని రుషికొండ బీచ్ రోడ్డులో గల ఏ1 గ్రాండ్ లో నిర్వహించిన భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (కూటమి)ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధికి ప్రతీక అని, తెలుగుదేశం పార్టీ అంటేనే ప్రజలకు నమ్మకమని కొనియాడారు. గత రెండేళ్లలో నియోజకవర్గంలో పర్యాటక రంగ ప్రోత్సాహం, ఐటీ, రహదారులు డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.? అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, మెగా డీఎస్సీ,



ముఖ్యమంత్రి సహాయనిధి ?ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తూ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో సంగీత్ మాధూర్, జిల్లా అధ్యక్షులు పట్టాభి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు పంచకర్ల సందీప్, నియోజకవర్గ పరిశీలకులు మల్ల సురేంద్ర, బీజేపీ నాయకులు ప్రమోద్ చక్రవర్తి, జెడ్ సి అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, చిన్ని కుమారి లక్ష్మి, పరిమి భూకనేశ్వరి శాఖరి శ్రీనివాస్, వివిధ డైరెక్టర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్వర్ణ భారతి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ఇచ్చాపురం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మే -2026 ఫలితాల్లో ఇచ్చాపురం స్వర్ణ భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పోతల.మోక్ష 467 మార్కులు, వలపల.దీపిక 462 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో అల్లాడ.గాయత్రి 449 మార్కులతో ప్రతిభ కనబరిచింది. అలాగే 40 మందికి పైగా విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించి విశేష ఫలితాలు నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరంలో ఇసురు.గీత 990 మార్కులు, దుర్గాసి.దీపిక 985 మార్కులు, దూపాన.దేవి 982 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. 900కు పైగా మార్కులు 30 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ చాట్ల.తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని తమ కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు అధ్యాపక సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ చాట్ల.రాము, కళాశాల ప్రిన్సిపాల్స్ జల్లు జయప్రకాష్, కె.సందీప్, కె.వి.శ్రీనివాస్ తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతకానికి గురైన వలస కూలి.!!

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** పొట్టకూటి కోసం కూలి పనులకు వలస వెళ్లిన మహిళ విద్యుత్ ఘాతకానికి గురై ఆస్పత్రిలో చేరిన సంఘటన తన సొంత గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముమ్మిన రమణ భార్య రాము (52) కూలీ నిమిత్తం భార్య భర్త ఇద్దరు గాజువాక మల్కాపురం ఏరియా లో అద్దెకు నివసిస్తూతేదీ 17.06.2027 బుధవారం నాడు శ్రీ హరిపురం జనతా కోలని బంగారమ్మ గుడి వద్ద ఒక ఇల్లు నిర్మాణ కూలీపని నిమిత్తం వెళ్లిన ఆమె బిల్డింగ్ పిల్లర్లు వేసే సమయంలో పైన ఉన్న ఎలక్ట్రికల్ లైన్ తగిలి శరీరమంతా కాలిపోయి ప్రాణపాయ పరిస్థిలో కేజీహెచ్ లో భర్నిశీగ్ (ప్లాస్టిక్ సర్జరీ)వార్డ్ రూమ్ నంబర్12 నందు చికిత్స నిమిత్తం నిన్న రాత్రి జాయిన్ చేశారు. బ్రతుకు తెరువుకు పనుల నిమిత్తం వలస పోయినా సరే మారని కుటుంబ పరిస్థితులులో ఈ కుటుంబశీ మొత్తం ఇద్దరు పిల్లలతో దీనా స్థితిల వున్నశీదున వెంటనే విద్యుత్ శాఖ వారు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందించి సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కోరుతున్నారు





# ప్రభుత్వ బడిలో కలెక్టర్ కుమారుడు..!!

## ఆదర్శంగా నిలిచిన జిల్లా మేజిస్ట్రేట్

**విజయనగరం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేందుకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి ఒక అద్భుతమైన నిర్ణయంతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. తన కుమారుడు ఎన్. క్రిష్ ధరణ్‌రెడ్డిని ఆయన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.

### పదో తరగతిలో చేరిక...

క్రిష్ ధరణ్‌రెడ్డి గత విద్యా సంవత్సరంలో విజయవాడలోని పడమట జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి పూర్తి చేశాడు. తండ్రి ప్రభాకరరెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో.. క్రిష్ ధరణ్‌రెడ్డిని పార్వతీపురంలోని 'డాక్టర్ దిండిగల్ వెంకట్‌రావు మెమోరియల్ మున్సిపల్ పాఠశాల'లో పదో తరగతిలో చేర్పించారు.

### బాధ్యత పెరిగింది...

ఒక జిల్లా మేజిస్ట్రేట్ స్థాయి అధికారి తన కుమారుడిని తమ పాఠశాలలో చేర్పించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ అబ్బాయి తమ బడిలో చేరడంతో పాఠశాల సిబ్బందిపై బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు మరింత కృషి చేస్తామని ఆయన 'పేర్కొన్నారు.



### కొనసాగుతున్న ఆదర్శం....

ఈ పాఠశాలలో ఒక ఉన్నతాధికారి పిల్లలు చదవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఇక్కడ ఐటీడీఏ పీవో గా పనిచేసిన కూర్మనాథ్ కూడా తన కుమారుడిని ఇదే మున్సిపల్ పాఠశాలలో చదివించి అప్పట్లోనే ఆదర్శంగా నిలిచారు. ఇప్పుడు కలెక్టర్ కూడా అదే బాటలో పయనిస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేశారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానికులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు ఉన్నాయనే సందేశాన్ని ఈ ఘటన చాటిచెబుతోంది.

# అమరవీరుల కలల సాకారానికి ప్రజా ఉద్యమాలే ఆయుధం..కట్టం కన్నయ్య కు ఘననివాళి

**పోలవరం జిల్లా (చింతూరు , జూన్ 18 ( మనం న్యూస్ ) :** తులసిపాక గ్రామంలో కామ్రేడ్ కట్టం కన్నయ్య రెండవ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో సీపీఎం నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రవాణా, ఉపాధి వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు సీసం సురేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తొలుత కట్టం కన్నయ్య స్మారక స్తూపం వద్ద ఎర్రజెండా ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్నయ్య కుటుంబ సభ్యులు, సీపీఎం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీరామ్ మూర్తి

**గొలుగొండ , జూన్ 18 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం లో గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీరామ్ మూర్తి ముందుగా పాఠశాల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అందుబాటులో దొరికే మునగాకు కూర వంటలలో వాడాలని సూచించారు, అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల వివరాలు తెలుసుకోని సూచనలు ఇవ్వడం జరిగింది. కొత్తగా నిర్మిస్తున్న హ్యాండిల్ రాంప్ మరియు పాఠశాలలో పనులు గురించి జెఈ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడం, సకాలంలో పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందరికీ అందేలా చూడాలని మండలంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల అభివృద్ధికి, పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ కి తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు,బానోజీరావు, బాలకృష్ణ ఉమ అజ్మీత్ మరియు CRP రామకృష్ణ పాల్గొన్నారు.



# విత్తనాల పంపిణీ



**శ్రీకాకుళం జిల్లా , జూన్ 18 ( మనం న్యూస్ ):** ఇచ్చాపురం మండలం, కీర్తిపురం, పాయితరి కొలిగం గ్రామ సచివాలయంలో రైతులకు విత్తనాలను టీడీపీ మండల అధ్యక్షులు లోపింటి.పద్మనాభం పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గిన్ని.బాలరాజు, లెంక.మురళీకృష్ణ, వలపల.నరహరి, వ్యవసాయ శాఖ ఎఈఓ జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తనాలను స్వీకరించారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థిని ప్రతిభ



**పాయకరావుపేట , జూన్ 18 ( మనం న్యూస్ ) :** బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షల్లో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎమ్.పి.సి విభాగం నందు తుమ్మపాల ఇందు 468/470 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి తెలిపారు. తుని, పాయకరావుపేట జంట నగరాల చరిత్రలో తమ విద్యార్థిని అదిక మార్కులు సాధించడం గర్వ కారణమని అయన తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినిని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పేదలు అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**లావేరు , జూన్ 18 ( మనం న్యూస్ ) :** బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధి కోసమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుడి ఈశ్వరరావు అన్నారు గురువారం నాడు ఎన్ డి ఏ పరిపాలన రెండేళ్ల భాగములో ప్రజలకు ఆర్థిక సంక్షేమ పథకాలు ఎలా అందిస్తున్నాము ప్రజలకు చెప్పడానికి నాలుగు మండలాల ప్రజలకు ఎచ్చెర్లలో ఏర్పాటుచేసిన సభకు ఎమ్మెల్యే హాజరయ్యారు ముఖ్యఅతిథిగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ సభలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలను చర్చించవలసిన అవసరం ఉందని తెలిపారు అదేవిధంగా రాష్ట్రంలో మునిపెన్నడూ లేని అభివృద్ధిని అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మా యొక్క అభివృద్ధి జవాబుదారితనంగా ప్రజలకు చెప్పడం జరిగిందని తెలిపారు గతంలో వైయస్సార్ పార్టీ రాష్ట్రాన్ని అదో గతి పాలు చేసిందని తెలిపారు దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో అన్ని రంగాల్లో ముందుండాలంటే మన ప్రభుత్వాన్ని గెలిపించే బాధ్యత మళ్లీ ప్రజలదేనని చెప్పారు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి మూడు పార్టీలు కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం అనునిత్యం పార్టీలు కష్టపడుతున్నాయని తెలిపారు చంద్రబాబు నాయుడు 4 సార్లు సుదీర్ఘ ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి పనిచేయడం మనందరికీ గర్వకారణమని తెలిపారు ఆయన అనుభవమే మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు రాజధాని పనులు సరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు అందులో భాగంగా గూగుల్ టాటా పెద్ద పెద్ద కంపెనీలు యువతకు ఉపాధి కోసం ప్రారంభించడం జరిగిందని చెప్పారు తెలుగుదేశం ప్రభుత్వం కార్యకర్తలకు ఎప్పుడు అండదండగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో నాయకులు చౌదరి బాబ్జి లంక శ్యామల రావు పిసిని జగన్నాథం లంక ప్రభ ముప్పిడి సురేష్ ఎంపీ సోదరులు సూర్యనారాయణ ముళ్ళ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## రెండేళ్లలో 4.5 లక్షల ఇళ్లు నిర్మించాం : మంత్రి కొలుసు



**అమరావతి , జూన్ 18 ( మనం న్యూస్ ) :** గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేశామని గృ హ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మరో 4 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, వాటి నిర్మాణాలు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యం తో ప్రభుత్వం ఉందని, గృహ నిర్మాణ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంత్రి పార్థసారథి గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేయడంతోపాటు కొత్తగా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. కొత్తగా పీఎంఏవై 2.0 కింద రాష్ట్రానికి ఇప్పటి వరకు 87 వేల ఇళ్లు మంజూరు కాగా, వాటిలో ఇప్పటికే 12 వేల గృహాల వరకు పూర్తయినట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి యూనిట్ వ్యయం రూ.2.5 లక్షలుగా కొనసాగిస్తూనే.. లబ్ధిదారులకు అదనంగా రూ.3 లక్షల వరకు వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పించే నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రుణాలపై వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో అంతకుముందు టీడీపీ ప్రభుత్వం అమ లు చేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసి ంగ్ పథకాన్ని నిలిపివేసి, లక్షలాది మంది పేదలకు అన్యాయం చేసిందని మంత్రి విమర్శించారు. '2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వం పీఎంఈవై ప్రోగ్రాం ప్రారంభం కాకముందే.. కేంద్రం నుంచి ఎలాంటి సహకారం లేకుండానే ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. 5,63,179 ఇళ్ల నిర్మాణాన్ని గ్రౌండింగ్ చేసింది. వాటిలో 2.73 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీం లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా నిలిపివేసింది.' అని వివరించారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో కేంద్రం రాష్ట్రానికి మొత్తం 15.54 లక్షల ఇళ్లను మం జూరు చేయగా.. కేవలం 6,70,636 ఇళ్లను మాత్రమే పూర్తి చేయగలిగారని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని, ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపారు.

# ఎం.అలమండలో మూడు కార్యక్రమాలు..పిఏసిఎస్ శంకుస్థాపన, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, వరి విత్తనాల పంపిణీ


**దేవరాపల్లి , జూన్ 18 ( మనం న్యూస్ ) :** మండలంలోని ఎం.అలమండ గ్రామం గురువారం మూడు కీలక కార్యక్రమాలకు వేదికైంది. రైవాడ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రనాయుడు ఆధ్వర్యంలో పిఏసిఎస్ భవన శంకుస్థాపన, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, ఖరీఫ్ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాలు ఒకే వేదికపై జరిగాయి.మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు కలిసి పిఏసిఎస్ భవనానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.అదే వేదికపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ వరి విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతుల కోసం 4688 క్వింటాళ్ల 11 రకాల వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి రైతుకూ విత్తనాలు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, జిల్లా హౌసింగ్ బోర్డు చైర్మన్ తాతబాబు, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల్ అప్పలరాజు, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, ఎన్డీఏ కూటమి నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లో అగ్ని ప్రమాదం

**అనకాపల్లి , జూన్ 18 ( మనం న్యూస్ ) :** ఎలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లో అగ్ని ప్రమాదం .. తులసి ట్రావెల్స్ కు చెందిన ట్రావెల్ బస్సు. భువనేశ్వర్ నుంచి చెన్నైకి వెళ్తుండగా రేగుపాలెం జంక్షన్ వద్ద అగ్ని ప్రమాదానికి గురైన ప్రైవేట్ ట్రావెల్ బస్సు . షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్న ఫైర్ సిబ్బంది..బస్సులో నుంచి ప్రయాణికులు సురక్షితంగా దిగిపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు.. మంటలు అదుపులోకి తెస్తున్న ఫైర్ సిబ్బంది



# రైతు కష్టాన్ని అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు

**- ఆక్వా, పొగాకు, తోతాపూరి మామిడి
రైతుల సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు
- తోతాపూరి మామిడికి కేజీకి రూ.4 ప్రోత్సాహకం, ఫీడ్ ధర కేజీకి
రూ.4 తగ్గింపు, పొగాకు కనీస ధర రూ.200 తగ్గకూడదు
- రాష్ట్ర ఆర్థిక సవాళ్లు ఉన్నా రైతు సంక్షేమంలో
రాజీ లేదు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి , జూన్ 18 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం సీఎం క్యాంపు కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడిన ఆయన, ఆక్వా ఫీడ్ ధరలు, వర్జీనియా పొగాకు కొనుగోళ్లు, తోతాపూరి మామిడి రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విస్తృత సమీక్ష నిర్వహించి రైతులకు మేలు చేసే కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి సరుకుల ధరల పెరుగుదల కారణంగా ఫీడ్ కంపెనీలు ధరలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపినా, రైతులపై భారం పడకూడదన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు జోక్యం చేసుకున్నారని చెప్పారు. ఫీడ్ ధరలను ఏకపక్షంగా పెంచడానికి ప్రభుత్వం అనుమతించలేదని, రైతులు, కంపెనీల మధ్య సమన్వయం ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయానికి రావాలని సీఎం సూచించారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరస్పర అంగీకారంతో పరిమిత స్థాయిలో ధరల సవరణకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఫీడ్ ధర కేజీకి ఇప్పుడున్న ఎంఆర్‌పీ రూ.112 నుంచి రూ.108కి తగ్గనుంది. ఆక్వా ఫీడ్ ధర స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులు, అధికారులతో ఒక కమిటీ వేయాలని, 20 రోజుల్లోగా కమిటీ నివేదిక సమర్పించాలని, అనంతరం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పినట్లు మంత్రి తెలిపారు.

### వర్జీనియా పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం

అంతర్జాతీయ మార్కెట్లలో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పెరగడం, ఎగుమతి పరిస్థితులు మారడం వల్ల ధరలు ప్రభావితమైనప్పటికీ రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. పొగాకు వేలం కేంద్రాల్లో అన్ని కొనుగోలు సంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలని, పొగాకు బోర్డు పరిధిలోని అన్ని ప్లాట్‌ఫారమ్‌లు పూర్తిస్థాయిలో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రైతులు తీసుకొచ్చిన పొగాకును తిరస్కరించే పరిస్థితి ఉండకూడదని, మార్కెట్‌లో పొగాకు రకం ఏదైనా కిలో రూ.200 కంటే తగ్గడానికి వీల్లేదని సీఎం ఆదేశించారని, పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. వేలం కేంద్రాల వెలుపల జరిగే అనధికార కొనుగోళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా భవిష్యత్తులో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాగు విస్తీర్ణంపై




రైతులకు ముందస్తు మార్గదర్శకాలు అందించే చర్యలు చేపడతామని తెలిపారు.

### తోతాపూరి మామిడి రైతులకు కేజీకి రూ.4 ప్రోత్సాహకం

తోతాపూరి మామిడి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం జరగకూడదన్న సంకల్పంతో గత ఏడాదిలాగే ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడికి కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వ ప్రోత్సాహకం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు వెల్లడించారు. పల్ప్ పరిశ్రమల్లో నమోదు చేసుకుని మామిడిని విక్రయించిన రైతుల ఖాతాల్లో నేరుగా ప్రోత్సాహక మొత్తాన్ని జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిర్ణయం వేలాది మంది మామిడి రైతులకు గణనీయమైన ఊరటనిస్తుందని చెప్పారు. జూన్ 20న పల్నాడు జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమంలో పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,000 చొప్పున రైతులకు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో రైతు సంక్షేమానికి ఇంతటి ప్రాధాన్యం ఇవ్వడం అరుదైన విషయమని అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కార మార్గాలు అన్వేషిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల ఆదాయం పెరగడం, గిట్టుబాటు ధరలు లభించడం, ఉత్పత్తి వ్యయాలు తగ్గించడం, అవసరమైన చోట ప్రభుత్వ జోక్యంతో రైతులకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యాక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేమ స్వామి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసిహారెడ్డి, దామరచెర్ల జనార్థన్ పాల్గొన్నారు.



# నగరం లో గోద్రెజ్ ఇంటీరియో ప్రారంభం

**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** గోద్రెజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్ కు చెందిన ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ 'గోద్రెజ్ "ఇంటీరియో' విశాఖపట్నంలో సరికొత్త కంపెనీ సొంత స్టోర్ ను గురువారం ప్రారంభించింది. ద్వారకా నగర్ ఏరియాలో 8000 చదరపు అడుగుల భారీ వైశాల్యంలో ఏర్పాటైన ఈ స్టోర్ ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత పెద్దది కావడం విశేషం అని గోద్రెజ్ ఇంటీరియో కన్స్యూమర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ డాక్టర్ దేవ్ నారాయణ చెప్పారు. అంతేకాకుండా తమిళనాడు మార్కెట్లో కూడా ఈ బ్రాండ్ తన రిటైల్ వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. విశాఖపట్నం కొత్త స్టోర్ అనేది కస్టమర్ల ఆలోచనలకు తగ్గట్టుగా ఉండే మంచి డిజైన్లు, క్వాలిటీ ఫర్నిచర్ ను వారికి మరింత దగ్గర చేయాలనే మా నిరంతర ప్రయత్నానికి నిదర్శనం అన్నారు. ఈ షోరూమ్ కి వచ్చే కస్టమర్లు వివిధ రకాల స్టైల్స్, డిజైన్లు, ఫీచర్లను స్వయంగా చూసి ఒక మంచి షాపింగ్ అనుభవాన్ని పొందవచ్చు అని, వారికి సహాయం చేయడానికి మా సిబ్బంది కూడా ఉంటారన్నారు. కస్టమర్లకు నచ్చేలా, వారి ఇళ్లను ఎలా అలంకరించుకోవాలో ఐడియా వచ్చేలా ఒక మంచి వాతావరణాన్ని కల్పించడమే మా లక్ష్యం. దీనివల్ల వారు ఆలోచించి మంచి ఫర్నిచర్ను ఎంచుకోగలుగుతారు. ఈ స్టోర్ మంచి ప్రధాన ప్రాంతంలో ఉండటం మరియు మార్కెట్లో గోద్రెజ్ ఇంటీరియో బ్రాండ్ కి ఉన్న మంచి గుర్తింపు వల్ల.. 2027 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ఒక్క స్టోర్ నుండే ఏడాదికి రూ. 10 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నాం అన్నారు. ఈ కొత్త స్టోర్ ప్రారంభంతో ఏపీలో గోద్రెజ్ ఇంటీరియో తన వ్యాపారాన్ని మరింత విస్తరించింది. ఈ ప్రాంతంలో మాకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో కస్టమర్లు ఉన్నారు. 2027 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రాష్ట్రంలో మరో 20 స్టోర్లను తెరవాలని ప్లాన్ చేస్తున్నాం అని, రాబోయే 3 సంవత్సరాలలో 25 శాతం వృద్ధిని సాధించడమే మా లక్ష్యం అని చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద 40 కోట్ల రూపాయల ఆదాయాన్ని, దక్షిణాది రాష్ట్రాల నుండి రూ. 300 కోట్ల ఆదాయాన్ని సాధిస్తామని భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

# "డ్రింక్ ఫ్రం ట్యాప్" అమలుపై జీవీఎంసీలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**- 24X7 నాణ్యమైన తాగునీటి సరఫరా లక్ష్యంగా అధికారులకు ప్రత్యేక శిక్షణ**
**- అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ వేదికగా రాష్ట్రస్థాయి శిక్షణ**
**- జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ**



**విశాఖపట్నం , జూన్ 18 ( మనం న్యూస్ ) :** అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా "డ్రింక్ ఫ్రం ట్యాప్ ప్రాజెక్టు అమలుపై మూడు రోజుల శిక్షణ మరియు పరస్పర అభ్యాస కార్యక్రమం గురువారం జీవీఎంసీ పాత కౌన్సిల్ హాలులో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని సీపీఎచ్ఈఈఓ , అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా , గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తరఫున అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని 24 గంటలూ అందించేందుకు "డ్రింక్ ఫ్రం ట్యాప్" కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల అధికారులు, ఇంజనీర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానాలపై అవగాహన పెంపొందించుకోవడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ, ఏపీయూఎఫ్ఐడీసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ వాణి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్



శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కామేశ్వరరావు, ఎ ఎస్ సి ఐ అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. స్నేహలత పాల్గొన్నారు. సీపీఎచ్ఈఈఓ సంయుక్త సలహాదారు డా. వి.కె. చౌరాసియా "డ్రింక్ ఫ్రం ట్యాప్" కార్యక్రమ లక్ష్యాలు, సేవా ప్రమాణాలు, పట్టణ స్థానిక సంస్థల బాధ్యతలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. అనంతరం ఒడిశా ప్రభుత్వ వాట్కో కన్సల్టెంట్ చిన్మయ్ త్రిపాఠి నిరంతర తాగునీటి సరఫరా వ్యవస్థల ప్రణాళిక, రూపకల్పన, అమలు అంశాలపై సాంకేతిక ప్రజెంటేషన్ అందించారు. జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ జీవీఎంసీలో 24/7 నీటి సరఫరా వ్యవస్థ, తాగునీటి శుద్ధి కేంద్రాలు ,స్కాడా వ్యవస్థ నిర్వహణ తదితర అంశాలను కార్యక్రమంలో వివరించారు. సాంకేతిక సమావేశాల్లో నాన్-రెవెన్యూ వాటర్ తగ్గింపు, ప్రాజెక్టు వ్యయ నియంత్రణ, 24ఇ7 నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ, ఐగాట్ నేషనల్ అర్బన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సామర్థ్యాభివృద్ధి అంశాలపై నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమం, ఏ ఎస్ సి ఐ సి ఇ యు జి అండ్ ఐడి కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. స్నేహలత ఐ గాట్ మాడ్యూల్స్ మరియు ఎన్ యు ఎల్ పి ప్లాట్‌ఫారమ్‌పై పాల్గొనేవారికి ఆచరణాత్మక అవగాహన కల్పించారు .కొనసాగుతున్న నగర స్థాయి సామర్థ్య నిర్మాణ ప్రయత్నాలలో ఈ సాధనాలను ఎలా అనుసంధానించవచ్చో ఆమె ప్రదర్శించారు. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 20 వరకు కొనసాగనుండగా, మాధవధారలోని స్కాడా వ్యవస్థ, గాజువాక నీటి శుద్ధి కేంద్రం లకు క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు నగర కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ నీటి సరఫరా ఇంజనీర్లు పల్లమరాజు ,ఏడుకొండలు , కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ,రాష్ట్రంలోని వివిధ పట్టణ స్థానిక సంస్థల అధికారులు, ఇంజనీర్లు, తాగునీటి రంగ నిపుణులు , జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.


WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com
సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365


# సాయికృష్ణ కేసును సీబీఐకి అప్పగించాలి!



**విజయవాడ , జూన్ 18 ( మనం న్యూస్ ) :** గాదె సాయికృష్ణ కేసును ప్రభుత్వం సీబీఐకి అప్పగించాలని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. 'తప్పు చేయకపోతే సీఐ నాగరాజును ఎందుకు సస్పెండ్ చేశారు? సీబీఐ విచారణతోనే బాధ్యులందరిపై చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుంది' అని అన్నారు. గురువారం సాయంత్రం సాయికృష్ణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అతడి తల్లి విజయలక్ష్మిని ఓదార్చారు. హైకోర్టు న్యాయవాది అయిన సాయికృష్ణ పిన్ని కనకదుర్గ.. ఘటన వివరాలను ఆయనకు తెలియజేశారు. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్న కొంతమంది పోలీసుల వల్ల ప్రజలు పోలీసు స్టేషన్లకు వెళ్లడానికి భయపడుతున్నారని అన్నారు. విజయవాడ పోలీసు కమిషనర్, డీసీపీ, సీఐతోపాటు డీజీపీకి సైతం ఈ ఘటనలో ప్రమేయం ఉందని ఆరోపించారు. వీరిని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. రోదిస్తున్న తల్లిని పోలీసుస్టేషన్‌కు పిలిచి మరీ 'నీ కొడుకు ఫొటోకు దండ వేసుకో' అని సీఐ హేళనగా మాట్లాడడం అమానవీయమని.. అన్నారు. సాయికృష్ణను కోర్టులో హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించిన తర్వాత గత్యంతరం లేక సీఐని సస్పెండ్ చేశారని ఆరోపించారు. సాయికృష్ణ తల్లి న్యాయపోరాటంలో వైసీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.